మంచి పనులకి
బాంకులో
డబ్బు ఆదాకి
సంబంధం?

శ్రీమతి
గిరి
రమణారావు
కథ

# సేవింగ్ స్కీమ్

మనం ఇంత టెన్షన్‌తో పరీక్షకు బయల్దేరుతుంటే అదే ఆత్రుతతో మీ అమ్మగారు కూడా వచ్చేస్తున్నారెక్కడికి?

"బ్యాంక్‌కి.... సేవింగ్ స్కీమ్" వారి మాటని త్రుంచేస్తూ అంది సుప్రియ.

ప్రతిదీ వేళాకోళం పట్టించే తోటి విద్యార్థులంటే సుప్రియకు ఒళ్ళుమంట. సాధ్యమైనంతవరకూ ఐసొలేటెడ్‌గా వుండి పోతూంటుంది.

మగ పిల్లలూ ఒక్కోసారి ఆమెను ఆటపట్టిస్తూ వుంటారు. "వాళ్ల నాన్నగారు ఉద్యోగరీత్యా ఎక్కడో వున్నారని, పాపం! వాళ్ల అమ్మగారు కుక్కతో, పిల్లితో స్నేహం చేస్తుంటారు. అహహ" అంటూ— "అదీ సేవింగ్ స్కీమ్‌లో భాగమేమో" అంటూ అమ్మాయిలు వంత పాడుతుంటారు.

సుప్రియ దేనికీ జవాబు చెప్పదు. తన చదువేమిటో తానేమిటో అంతే.

సుప్రియ హస్యకి అతీతం— నల్గురు కలిసి మాట్లాడే స్థలంలో ఎప్పుడూ కనిపించదు. కాలేజీ మొదలైన సమయంలో హాజరవటం, పూర్తి అయి అవకముందే ఇంటికి బయల్దేరటం ఆమెకు అలవాటు.

"ఎందుకలా?" అని ఎవరయినా అడిగితే "ఒకేసారి భోంచేసి వస్తానని చెబుతుంది. మధ్యాహ్నానికి క్యారియర్ తెచ్చుకోకుండా రాత్రి పెందలాడే తినేస్తానని" బదులిస్తూ వుంటుంది.

కాపిటేషన్ ఎక్కువై, ప్రొఫెషనల్ కోర్సుల్లో సీట్లు సంపాదించడం కోసం అహర్నిశలూ కష్టపడి చదివి సాధించేవారితో పాటు తల్లిదండ్రుల సంపాదననూ కష్టాన్ని



బూడిదపాలు చేస్తూ చెడు వ్యసనాలకు బానిసలైన రోడ్డు సైడు రోమియోలు కాలేజీ స్టూడెంట్లుగా చెలామణీ కాకపోలేదు.

ఆ రెండో కోవకి చెందినవారే మహేష్, గణేష్, సురేష్, రమేష్.

వీరంటే కాలేజీలో అందరికీ హడలే— పొలిటికల్ ఇన్ఫ్లూయన్స్ వుండడంవలన కంప్లయింట్ యిచ్చే పరిధి నధిగమించినవా

రు.

అనాడు పరీక్షకు గైరుహాజరు కొట్టి ఊరమ్మట ఊరేగుతూ దారి తప్పి సంచరిస్తూ ఏదో ఎప్పుడో చేసిన పుణ్యం కొద్దీ ఓ దేవాలయం వైపుగా సంచరిస్తూ నిదానంగా నిశితంగా చూస్తూ ఓ చోట నిలబడిపోయారు నిస్తేజంతో. సుప్రియ తల్లి గుడి బయట బిచ్చగాళ్లకి పైసలు వరుసగా వేసి వస్తూ వుంటే...

బ్యాంకుకని చెప్పి యిలా త్రోవ తప్పిందేమిటి? ఏమో... అనుకుని నవ్వుకున్నారు.

* * *

ఎన్నడూ లేనిది సుప్రియ కాలేజీకి నాలుగురోజులు హాజరు కాలేదు.

తిరిగి కాలేజీకి వచ్చిననాడు లెక్చరర్లు సంతోషంతో చూసారు. స్టూడెంట్స్ ఆశ్చర్యం వ్యక్తపరిచారు.

కారణం అడిగారు బెంచిమేట్సు.

మర్యాదకోసం సమాధానం చెప్పిందామె

"పక్కింటివారు ఊరికి వెళ్లారనీ, వారింట్లో ముసలాయనకి ఆరోగ్యం బాగులేకపోతే, హాస్పిటల్‌లో పెట్టామనీ, వాళ్ల వాళ్లకి టెలిగ్రాం యిచ్చి వచ్చేవరకూ ఆయన్ని కనిపెట్టుకుని వున్నామనీ, తల్లికి సహాయం చేసాననీ"... సారాంశం.

తమలో తాము నవ్వుకున్నారు సహాధ్యాయినులు.

మా అమ్మగారయితే 'అదీ సేవింగ్ స్కీమ్‌లో ఓ భాగం అంటుంది' అనుకుంది తనలో తాను సుప్రియ. మంచిపన్లు చేయటమంటే బ్యాంకులో డబ్బు ఆదా చేసినట్లు— అవసరమొచ్చినపుడు ఆదుకునేది ఆ పుణ్యమే— అది ఆవిడ థియరీ.

కాలేజీ ఫైనల్ పరీక్షలలో సుప్రియకు టైఫాయిడ్ వచ్చింది. పరీక్షకు హాజరు కాలేదనుకున్నారు అందరూ— ఫస్ట్ ర్యాంకు మరొకరి పరమౌతుందని ఆనందపడ్డారు. ఆమె తలబిరుసుతనం తగ్గిపోతుందని సంబరపడ్డారు.

అయితే సమయానికి సుప్రియ పరీక్ష రాసెయ్యటం, డిస్‌టింక్షన్ తెచ్చుకోవటం... ఎవ్వరూ ఊహించలేనంతగా జరిగిపోయింది.

పరీక్ష తప్పిన దుష్ట చతుష్టయానికి యింటి నుండి డబ్బు రాబడి తగ్గిపోయింది. పాకెట్ మనీ రావటం లేదని చెడు వ్యసనాలని ప్యాక్ చేసుకోవటం తగ్గించలేదు.

ఓనాడు సుప్రియ ఇంటికి కన్నం వేయాలని చూసారు.

సమయానికి కుక్క, పిల్లి వాతపడ్డారు.

పిల్లి కళ్లు పీకబోయింది.

కుక్క కాలు కొరికేసింది.

హడావిడిగా లేచి చూసారు తల్లీ కూతురు.

వారు పారిపోయారు.

దేమునికి నమ్మకంగా నమస్కరించి నిద్రకుపక్రమించారిద్దరూ.

దొంగతనం బయటపడిందని వారు మొఖం చాటు చేసారు సుప్రియకు.

"పోలీసు కంప్లయింట్ ఇద్దాం అమ్మా" అన్నది సుప్రియ తల్లితో—

"మనం యిచ్చే పనిష్మెంట్ ఏపాటిది! భగవంతుడు ఇవ్వబోయే శిక్షముందు వాళ్ల ఖర్మానికి వాళ్లని వదిలివేయటమే మంచిది" అన్నారు ఆవిడ.

"నిజమేనమ్మా! నాన్నగారు ఎప్పుడూ చెబుతూ వుంటారు. వాళ్లని కాదు శిక్షించాల్సింది. ఓ క్రమశిక్షణతో పెంచలేని వారి తల్లిదండ్రులని" అని ఆ తల్లి సోషల్ సర్వీస్, మీటింగులని ఇల్లు పట్టకుండా తిరుగుతుంటుంది. తండ్రి బిజినెస్ అంటూ ఊరేగుతారు అంది సీరియస్గా.

* * *

కాలచక్రం తిరుగుతోంది.

సుప్రియ ఐ.ఏ.ఎస్. ఆఫీసరుగా ఆ ఊర్లోనే చార్జి తీసుకొంది.

తల్లిదండ్రి సంతోషంతో తలమునకలయినారు.

లాటరీలో కారు వచ్చింది.

స్వంత యిల్లు ఏర్పరచుకున్నారు.

దుష్ట చతుష్టయం తండ్రులు దుర్మరణం పాలయ్యారు తగాదాలలో.

వారి ఆస్తి హారతి కర్పూరంగా హరించుకుపోయింది.

డ్రగ్ ఎడిక్టయి, దారి తప్పిన వారిని కస్టడీలోనికి తీసుకున్నారు.

వార్ని విడిపించటానికి ఇపుడే ఇన్ఫ్లూయన్సు లేదు.

* * *

ఓనాడు సుప్రియ కారులో వెళ్తోంది వంటరిగా.

దూరంగా లారీలో మూటలు, మరేదో సరంజామా వేయటం కనబడింది. చాలామంది ఒకరినొకరు అందిస్తున్నారా వస్తువులను — లారీలో నిలబడి అందుకుంటున్న అతను 'క్యాచ్' అంటూ పట్టుకుంటున్నాడు.

ఏదో గలాటాలా తోచిందామెకు.

అటువైపుగా కారు పోనిచ్చింది.

వారు మరెవరో కాదు. తనతో చదువు



## యూరప్ చాక్లెట్స్

యూరప్లో ఏ దేశం వెళ్ళినా మనకు ఎక్కువగా కన్పించేది చాక్లెట్లు! పసివారినుండి పండుముదుసలి వరకూ ఎంతో ఆత్రంగా చాక్లెట్లను తింటారు యూరోపియన్లు! అయితే యూరప్లోని స్పెయిన్ దేశస్థులు మొట్టమొదటిసారి 1520వ సంవత్సరంలో చాక్లెట్లను తిన్నారట! అలాగే మొట్టమొదటి చాక్లెట్ల ఫ్యాక్టరీని 1756లో జర్మనీలోని బెర్లిన్ నగరంలో ప్రారంభించారు— సరైన చాక్లెట్ల రుచిని మీరు ఆస్వాదించాలంటే యూరప్ వెళ్ళాల్సిందే!

—జూపిటర్

కొన్న రమేష్, సురేష్ మహేష్, గణేష్

'వాళ్నిపుడు అరెస్టు చెయ్యాలా!' అను కుంటూ కారు దిగి అటువైపు చేరుకుంది.

ఆమెని మాట్లాడనివ్వకుండానే 'గుడ్ మార్నింగ్ మేడమ్' అంటూ సమీపించారు వారు.

కాఫీ ఆఫర్ చేసారు.

"ఇంతకీ విషయమేమిటి?" అంది సుప్రియ సీరియస్‌గా.

"మేడమ్! మేము మారిపోయాము. మాకు బుద్ధి వచ్చింది" వారి గొంతులో నిజాయితీ కనిపించింది.

"మేము ఇన్నాళ్ళు చదువు మాని క్లాసులు ఎక్కొట్టేవారం.

కారణం లేకుండా స్ట్రయికులు చేసేవారం

బెంచీలు కుర్చీలు బద్దలు చేసేవారం.

బాంబులు వేసి బస్సులు దగ్ధం చేసేము.

ఏం బావుకున్నాం??

చిన్నప్పుడు కష్టపడలేదు.

ఇప్పుడు కష్టాల కౌగిట్లో కుళ్ళిపోయాం.

జననష్టం, ఆస్తినష్టం వాటిల్లింది. దేశానికి మా వంటి వారి వలన

దేశానికి మేము చీడపురుగులం.

మీ భాషలో చెప్పాలంటే షేవింగ్ స్కీమ్‌లో భాగస్తులం మేము. మీవలె సేవింగ్ స్కీమ్‌లో పాలు పంచుకోలేక పోయాము—

"అం...టే"— వీడీవిడకుండా అన్నాయి ఆమె పెదవులు ఆ మాటలు.

మేము మిమ్మల్ని ఇప్పటికి అర్థం చేసుకోగలిగాం మేడమ్.

జైల్లో కూర్చుని నెహ్రూగారిలా, గాంధీజీలా గ్రంథాలు రచించి గొప్ప మనుషులుగా చెలామణీ కాలేకపోయినా, మా సెల్ఫ్‌ని మేము ఎనలైజ్ చేసుకునే కెపాసిటీని ప్రసాదించాడు మాకు భగవంతుడు

"భగవంతుడా"! ఆశ్చర్యపోయింది తిరిగి.

"అవును మేడమ్! మీ సేవింగ్‌స్కీమ్ లోని అంతరార్థాన్ని ఇప్పటికి అర్థం చేసుకోగలిగాము.

"నవంబర్ వన్." చిటికనవేలు చూపిస్తూ చెప్పాడు రమేష్. అప్పుడప్పుడు గుడికి వెళ్తుండాలి— పేదవారికి సహాయపడాలి.

'నెంబర్ టూ' గణేష్ అందుకున్నాడు. పశుపక్ష్యాదులను ప్రేమగా చూడాలి'

'నీవలె నీ పొరుగువారిని ప్రేమించాలి, నెంబర్ త్రీ' అన్నాడు సురేష్—

పకపకా నవ్వింది సుప్రియ—

"ఇంకా వున్నాయి మేడమ్— అప్పుడే అయిపోయాయనుకున్నారా?" అంటూ నల్గురూ కలిసి మూకుమ్మడిగా సెలవిచ్చారు. 'ఎక్కువసార్లు తినకూడదని రోజుకి రెండు సార్లు మాత్రమే, అదీ లిమిటెడ్‌గా తినాలి' ఈ విషయంలో మేమొక పాయింట్ డివైడ్ చేసాము మేడమ్. అదేమిటంటే మన శరీరంలో ప్రతీ సిస్టమ్ కొంచెం లిమిటెడ్‌గానే పనిచేస్తుంటాయి. ఉదాహరణకు బ్లడ్‌ప్రెషర్ 120–80 మాత్రమే వుండాలి— అలాగే టెంపరేచర్ 98.6 Fవుండాలి. అది దాటితే రోగాల పాలవుతాము. అలాగే

తిండి ఎక్కువయితే మెదడు సరిగ్గా పనిచేయలేపోతుంది. మానసిక నిశ్చలత లేకపోవటమే దొంగతనం, దోపిడీలు, దౌర్జన్యం... ప్రపంచంలో జరగటానికి కారణాలు. అవువా... కాదా!''

'అవును. అవును. మీరందరూ చాలా కరెక్ట్‌గా చెప్పారు. ఐ యామ్ కంగ్రాట్యులేటింగ్ యు ఫర్ యువర్ ఎక్స్‌టెంపొరల్ ఫ్రీచింగ్స్'' అంటూ నవ్వుతూ అంతలోనే సీరియస్‌గా మారి

''ఇంతకూ మీరు చేస్తున్న పనేమిటి? ఎక్కడకు వెళ్తున్నారు? ఆ మూటల్లో ఏమున్నాయి?'? కలక్టర్ హోదాలో ప్రశ్నించింది సుప్రియ—

అయ్యో! తల్లీ! ఇంకా అర్థం కాలేదా! ఆంధ్రలో తుపాను బీభత్సం సంభవించింది కదా! వరద బాధితులను ఆదుకోటానికి బియ్యం, పప్పులు, బట్టలు దండుకుని వచ్చాము.

అదే... బ్యాంకులో డబ్బు వేయటానికి వెళ్తున్నాము.

సేవింగ్ స్కీమ్!

వారితో కలిసి నవ్వింది సుప్రియ.

మనస్సు స్పందిస్తోంటే వారి లారీ వెనుకగా తన కారును పోనిచ్చింది.

